# ఓబద్యా 1వ అధ్యాయము

1 ఓబద్యాకు కలిగిన దర్శనము. ఎదోమును గురించి ప్రభువగు యెహోవా సెలవిచ్చునది. యెహోవాయొద్ద
నుండి వచ్చిన సమాచారము మాకు వినబడెను. – ఎదోము మీద యుద్ధము చేయుదము లెండని జనులను
రేపుటకై దూత పంపబడియున్నాడు. 2 నేను అన్యజనులలో నిన్ను అల్పునిగా చేసితిని, నీవు బహుగా
తృణీకరింపబడుదువు. 3 అత్యున్నతమైన పర్వతములమీద ఆసీనుడై యుండి కొండసందులలో నివసించువాడా–
నన్ను క్రిందికి పడద్రోయ గలవాడెవడని అనుకొనువాడా, నీ హృదయపు గర్వముచేత నీవు మోసపోతివి. 4 పక్షిరాజు
గూడంతయెత్తున నివాసము చేసికొని నక్షత్రములలో నీవు దానికట్టినను అచ్చటనుండియు నేను నిన్ను క్రింద
పడవేతును; ఇదే యెహోవా వాక్కు. 5 చోరులేగాని రాత్రి కన్నము వేయువారేగాని నీ మీదికి వచ్చిన యెడల
తమకు కావలసినంత మట్టుకు దోచుకొందురు గదా. ద్రాక్షపండ్లను ఏరువారు నీ యొద్దకు వచ్చిన యెడల పరిగె
యేరుకొనువారికి కొంత యుండనిత్తురు గదా; నిన్ను చూడగా నీవు బొత్తిగా చెడిపోయియున్నావు. 6 ఏశావు
సంతతి వారి సొమ్ము సోదా చూడబడును; వారు దాచిపెట్టిన ధనమంతయు పట్టబడును. 7 నీతో సంధిచేసినవారు
నిన్ను తమ సరిహద్దువరకు పంపివేయుదురు; నీతో సమాధానముగా ఉన్నవారు నిన్ను మోసపుచ్చి నీకు బలాత్కారము
చేయుదురు; వారు నీ యన్నము తిని నీ కొరకు ఉరి యొడ్డుదురు; ఎదోమునకు వివేచన లేకపోయెను. 8 ఆ
దినమందు ఏశావు పర్వతములలో వివేచన లేకపోవునట్లు ఎదోములో నుండి జ్ఞానులను నాశనము చేతును; ఇదే
యెహోవా వాక్కు. 9 తేమానూ, నీ బలాఢ్యులు విస్మయ మొందుదురు, అందువలన ఏశావు యొక్క పర్వత
నివాసులందరు హతులై నిర్మూలమగుదురు. 10 నీ సహోదరులైన యాకోబు సంతతికి నీవు చేసిన బలాత్కారమునుబట్టి
నీవు అవమానము నొందుదువు, ఇక నెన్నటికిని లేకుండ నీవు నిర్మూలమగుదువ11 నీవు పగవాడవై నిలిచిన
దినమందు, పరదేశులు వారి ఆస్తిని పట్టుకొనిపోయిన దినమందు, అన్యులు వారి గుమ్మముల లోనికి చొరబడి
యెరూషలేముమీద చీట్లువేసిన దినమందు నీవును వారితో కలిసికొంటివి గదా. 12 నీ సహోదరుని శ్రమానుభవ
దినము చూచి నీవు ఆనందమొంద తగదు; యూదావారి నాశన దినమున వారి స్థితినిచూచి నీవు
సంతోషింపతగదు;13 నా జనుల ఆపద్దినము నీవు వారి గుమ్మములలోనికి చొరబడదగదు; వారి ఆపద్దినమున
నీవు సంతోషపడుచు వారి బాధను చూడ తగదు; వారి ఆపద్దినమున నీవు వారి ఆస్తిని పట్టుకొనతగదు;14
వారిలో తప్పించుకొనినవారిని సంహరించుటకు అడ్డత్రోవలలో నీవు నిలువతగదు, శ్రమ దినమందు అతనికి
శేషించినవారిని శత్రువులచేతికి అప్పగింపతగదు. 15 యెహోవా దినము అన్యజనులందరిమీదికి వచ్చుచున్నది.
అప్పుడు నీవు చేసినట్టే నీకును చేయబడును, నీవు చేసినదే నీ నెత్తి మీదికి వచ్చును. 16 మీరు నా పరిశుద్ధమైన
కొండమీద త్రాగినట్లు అన్యజనులందరును నిత్యము త్రాగుదరు; తాము ఇక నెన్నడు నుండనివారైనట్లు వారేమియు
మిగులకుండ త్రాగుదురు. 17 అయితే సీయోను కొండ ప్రతిష్ఠితమగును, తప్పించుకొనినవారు దానిమీద
నివసింతురు, యాకోబు సంతతివారు తమ స్వాస్థ్యములను స్వతంత్రించుకొందురు. 18 మరియు యాకోబు
సంతతివారు అగ్నియు, యోసేపు సంతతివారు మంటయు అగుదురు; ఏశావు సంతతివారు

వారికి కొయ్యకాలుగా ఉందురు; ఏశావు సంతతి వారిలో ఎవడును తప్పించుకొనకుండ యోసేపు సంతతివారు
వారిలో మండి వారిని కాల్చుదురు. యెహోవా మాట యిచ్చియున్నాడు. 19 దక్షిణ దిక్కున నివసించువారు ఏశావు
యొక్క ర్వతమును స్వతంత్రించు కొందురు; మైదానమందుండువారు ఫిలిష్తీయుల దేశమును స్వతంత్రించుకొందురు;
మరియు ఎఫ్రాయిమీయుల భూములను షోమ్రోనకు చేరిన పొలమును వారు స్వతంత్రించుకొందురు;
బెన్యామీనీయులు గిలాదు దేశమును స్వతంత్రించుకొందురు. 20 మరియు ఇశ్రాయేలీయుల దండు, అనగా
వారిలో చెరపట్టబడినవారు సారెపతువరకు కనానీయుల దేశమును స్వతంత్రించుకొందురు; యెరూషలేములో
చెరపట్టబడి సెఫారాదునకు పోయినవారు దక్షిణ దేశపు పట్టణములను స్వతంత్రించుకొందురు. 21 మరియు ఏశావు
యొక్క కొండకు తీర్పు తీర్చుటకై సీయోను కొండమీద రక్షకులు పుట్టుదురు; అప్పుడు రాజ్యము యెహోవాది
యగును.

# Obadiah 1

1 The vision of Obadiah. Thus saith the Lord GOD concerning Edom; We have heard a
rumour from the LORD, and an ambassador is sent among the heathen, Arise ye, and let us
rise up against her in battle. 2 Behold, I have made thee small among the heathen: thou art
greatly despised.

3 The pride of thine heart hath deceived thee, thou that dwellest in the clefts of the rock,
whose habitation is high; that saith in his heart, Who shall bring me down to the ground? 4
Though thou exalt thyself as the eagle, and though thou set thy nest among the stars,
thence will I bring thee down, saith the LORD. 5 If thieves came to thee, if robbers by
night, (how art thou cut off!) would they not have stolen till they had enough? if the
grapegatherers came to thee, would they not leave some grapes? 6 How are the things of
Esau searched out! how are his hidden things sought up! 7 All the men of thy confederacy
have brought thee even to the border: the men that were at peace with thee have deceived
thee, and prevailed against thee; they that eat thy bread have laid a wound under thee:
there is none understanding in him. 8 Shall I not in that day, saith the LORD, even destroy
the wise men out of Edom, and understanding out of the mount of Esau? 9 And thy mighty
men, O Teman, shall be dismayed, to the end that every one of the mount of Esau may be
cut off by slaughter.

10 For thy violence against thy brother Jacob shame shall cover thee, and thou shalt be cut
off for ever. 11 In the day that thou stoodest on the other side, in the day that the strangers
carried away captive his forces, and foreigners entered into his gates, and cast lots upon
Jerusalem, even thou wast as one of them. 12 But thou shouldest not have looked on the
day of thy brother in the day that he became a stranger; neither shouldest thou have rejoiced
over the children of Judah in the day of their destruction; neither shouldest thou have
spoken proudly in the day of distress. 13 Thou shouldest not have entered into the gate of
my people in the day of their calamity; yea, thou shouldest not have looked on their affliction
in the day of their calamity, nor have laid hands on their substance in the day of their
calamity; 14 Neither shouldest thou have stood in the crossway, to cut off those of his that
did escape; neither shouldest thou have delivered up those of his that did remain in the day
of distress. 15 For the day of the LORD is near upon all the heathen: as thou hast done, it
shall be done unto thee: thy reward shall return upon thine own head. 16 For as ye have
drunk upon my holy mountain, so shall all the heathen drink continually, yea, they shall
drink, and they shall swallow down, and they shall be as though they had not been.

17 But upon mount Zion shall be deliverance, and there shall be holiness; and the house of
Jacob shall possess their possessions. 18 And the house of Jacob shall be a fire, and the
house of Joseph a flame, and the house of Esau for stubble, and they shall kindle in them,
and devour them; and there shall not be any remaining of the house of Esau; for the LORD
hath spoken it. 19 And they of the south shall possess the mount of Esau; and they of the
plain the Philistines: and they shall possess the fields of Ephraim, and the fields of Samaria:
and Benjamin shall possess Gilead. 20 And the captivity of this host of the children of
Israel shall possess that of the Canaanites, even unto Zarephath; and the captivity of
Jerusalem, which is in Sepharad, shall possess the cities of the south. 21 And saviours
shall come up on mount Zion to judge the mount of Esau; and the kingdom shall be the
LORD'S.